తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

బుధవారం

27 నవంబర్ 2024

పేజీలు : 08


## డాక్టర్ బిఆర్ అంబేద్కర్

# సేవలు మరువలేనివి..!

## ఘనంగా రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం



**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 26 (జనంసాక్షి)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ .అంబేద్కర్ సేవలు మరువలేనివి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ వేడుకలు మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్నారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలిపారు. "హమారా విధానం, సంవిధాన్-హమారా స్వాభిమాన్" అనే నినాదంతో కార్యక్రమం సాగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆవిష్కరించిన విలువలను గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఎఫ్ పేదల పాలిట వరం

## నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 26 (జనం సాక్షి):**

సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరమని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పైతర, ఏనగండ్ల, కోనాపూర్, పైతర, సంగాయిపేట, చిన్నగంపూర్, వరిగుంతం, అప్పాజీపల్లి,రంగంపేట, కొల్చారం గ్రామాలకు చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను రంగంపేటలోని శ్రీ మదనానంద ఆశ్రమ ఆవరణలో కొల్చారం మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డితో కలిసి మంగళవారం అందజేశారు. అంతకుముందు ఏడుపాయల శ్రీ చైతన్య ఫంక్షన్ హాల్‌లో చిన్నాగంపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సోమ నర్సింహులు, గౌరీ లక్ష్మి దంపతుల ఇద్దరు పుత్రులు సాయి చరణ్, శ్రీ చరణ్ దోతి ఫంక్షన్ కార్యక్రమానికి హాజరై చిన్నారులను దీవించారు. ఆమె వెంట డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్,దొడ్లో ఆంజనేయులు, సిద్ధ రాములు,సురేష్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, మురళి గౌడ్, మానస శ్రీనివాస్ రెడ్డి, కథల మల్లయ్య, పశుపతి, ఆరే రవీందర్, చిట్యాల యాదయ్య, దత్తు రావు,శరణు, దుర్గేష్, నాగులు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఈవియంలు అత్యంత సురక్షితం

- **అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో నవంబర్ 26(జనంసాక్షి)**

భారత దేశంలో ఎన్నికల నిర్వహణకు ఉపయోగిస్తున్న ఈవియంలు అత్యంత సురక్షితమైనదిగా అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని పేర్కొంటూ మళ్లీ బ్యాలెట్ పేపర్లను అమల్లోకి తేవాలని కోరుతూ కొందరు వ్యక్తులు ఇటీవల సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని పిల్‌ను పరిశీలించిన సుప్రీం కోర్టు ధర్మాసనం కేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు వెలువరించారని కలెక్టర్ తెలిపారు. సుప్రీం కోర్ట్ న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పీబీ వరాల్ ఈ అంశంపై విచారణ జరిపిన అనంతరం పిటిషన్‌ను కొట్టివేస్తూ సంచలన తీర్పును వెలువరించారన్నారు. 9లో..

# విద్యార్థులు మరణించినా ప్రభుత్వం స్పందించదా..?



**మాజీ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి**

**వనపర్తి,నవంబర్26(జనంసాక్షి):**

రాష్ట్రంలో గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురై మరణిస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఏమిటని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 20 రోజులకు పైగా చికిత్స పొందుతూ నిన్ననే గురుకుల విద్యార్థిని శైలజ మరణించిందని, మళ్లీ ఉమ్మడి పాలమూరు జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆసుపత్రిలో 30కి పైగా విద్యార్థులు చేరారని, ఇందుకుప్రభుత్వ పర్యవేక్షణ లోపమేనని విమర్శించారు. ఏడాది కావస్తున్నా విద్యా శాఖ, హెూంశాఖ, మున్సిపల్ శాఖమంత్రుల నియామకానికి దిక్కు లేదని దుయ్యబట్టారు. 9లో..

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

## ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ నవంబర్ 26 (జనం సాక్షి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో గ్రామపంచాయతీ లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. సిర్గాపూర్ మండలం గోసాయిపల్లి పిడబ్ల్యూ రోడ్ నుంచి గోసాయిపల్లి వరకు రూ.1 కోటి 79 లక్షల లక్షలతో సిసి రోడ్డు, సిర్గాపూర్ మండల కేంద్రంలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల నుంచి 25 వేల వాటర్ హార్వెస్టింగ్ స్ట్రేక్చర్ ఎస్సీ హాస్టల్ ,నిజాంపేట మండలం పిడబ్ల్యూ రోడ్డు నుంచి పొద్చేపల్లి వరకు రూ.1 కోటి 70 లక్షల లతో పాటు నిజాంపేట్ మండల కేంద్రంలో సిసి రోడ్డుకు,నారాయణఖేడ్ మండల పరిధిలోని గునుకులకుంట గ్రామంలో నుంచి బద్దారం గ్రామం బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్ల 10 లక్షలు, నారాయణఖేడ్ మండలం హంగిర్గ ( కే ) గ్రామం నుంచి నాగల్ గిద్ద మండలం పరిధిలోని ఎర్రబోగుడ వరకు రూ. 2 కోట్ల 40 లక్షలు, నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామం నుంచి బీటీ రోడ్ వరకు, పోతనపల్లి నుంచి పలుగుతాండ నుంచి కద్పుల్ వరకు రూ. రెండు కోట్ల 70 లక్షలు రూపాయలతో బీటీ రోడ్డు ,అనంతరం గ్రామంలో 5 లక్షలతో సిసి రోడ్డు, కల్హేరు మండలం కేంద్రం రూ.5 లక్షలతో సి సి రోడ్లకు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ శెట్కర్, జహీరాబాద్ పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షులు వినోద్ పటేల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహేర్‌అల్లి, బంజారా సేవాలాల్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్ చౌహన్, మాజీ ఎంపిటిసి పండరిరెడ్డి, మోహన్ రెడ్డి, ముదిరాజ్ శంకర్, నందు పటేల్, శివకాంత్ పటేల్, సాయి చరణ్, భూముగొండ, సంగమేశ్ పటేల్, తాజా మాజీ సర్పంచ్లు యాదవ రెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలపై దౌర్జన్యకాండ

**శివ్వంపేట నవంబర్ 26 (జనంసాక్షి):**

మండల కేంద్రమైన శివ్వంపేటలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గత ప్రభుత్వం మన ఊరు మనబడి కింద ఎంపిక చేసి ఈ పాఠశాలను అభివృద్ధి చేయాలని సంకల్పించింది. అయితే ఈ పాఠశాలలో రెండు గదులను నిర్మాణానికి పూనుకొని పనులు మొదలుపెట్టారు. అయితే నిధులు చాలని వైనంతో సంబంధిత గుత్తేదారు మధ్యలోనే పనులను నిలిపివేశాడు. దీంతో ఈ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల బతుకు ఆఘమ్యగోచరంగా మారిపోయింది.



# భారత రాజ్యాంగంలో అందరూ సమానమే

వనపర్తి బ్యూరో నవంబర్ 26 (జనంసాక్షి)
కుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమని కలెక్టరేట్ ఏఓ భాను ప్రకాష్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అధికారులు, సిబ్బంది చేత భారత రాజ్యాంగం పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగానికి నవంబర్ 26, 1949న చట్ట సభల్లో ఆమోదం లభించిన నేపథ్యంలో ఏఓ భాను ప్రకాష్ రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

బిజినేపల్లి నవంబర్ 26 (జనం సాక్షి)
మండల పరిధిలోని షయిన్ పల్లి గ్రామంలో నిర్మిస్తున్న మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మంగళవారం నాడు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల రాజేష్ రెడ్డి పరిశీలించారు. అనంతరం సంబంధిత కాంట్రాక్టర్స్‌తో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి నేటి వరకు మార్కండేయ లిఫ్ ఇరిగేషన్ పనులకు దాదాపు 20 కోట్ల రూపాయలు మంజూరు చేశామని అయినా కూడా పనులు త్వరగా తిన కపోవడం ఏంటని కాంట్రాక్టర్లను నిలదీశారు. డిసెంబర్ 15వ తేదీ లోపు ఇరిగేషన్ పనులు మొత్తం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు కాంట్రాక్టర్. నాయకులు మస్నూరి బంగారయ్య, గంగన మోని తిరుపతయ్య, అమృత్ రెడ్డి, వెంకటస్వామి, కొండ నాగేష్. హరీశ్వర్ రెడ్డి, పర్వతాలు, నజీర్. ముక్తార్, వీరేందర్, గోవింద నాయక్, వాల్యా నాయక్, పండ్లపాప, వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# మాజీ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ సోదరుడు మురళి గుండెపోటుతో ఆకస్మిక మృతి



శ్రీరంగాపూర్ నవంబర్ 26(జనం సాక్షి)
వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ సోదరుడు మురళి(42)గుండె పోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జాతీయ ప్రొఫెషనల్ కాంగ్రెస్,వైద్య విభాగ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మంగళవారం ఉదయం వనపర్తి జిల్లా శ్రీరంగపురం మండల కేంద్రంలోని మృతుడు మురళి నివాసంలోని మృత దేహం పై పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రొఫెషనల్ కాంగ్రెస్, వైద్య విభాగ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ సోదరుడు మురళి(42) హఠాత్మరణం చెందడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులను ఓదార్చే ధైర్యం నింపారు. ఈ కార్యక్రమం శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాము యాదవ్ పెబ్బేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కార్యాకుల వెంకట్రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డిల్లో మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి యాదవ్, పి అశోక్ కుమార్ రెడ్డి, విజయ్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ద్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక సహాయం

ఉర్కొండ నవంబర్ 26 (జనం సాక్షి)
మండలంలోని జగబోయినపల్లి గ్రామానికి చెందిన శీలం వెంకటయ్య, జకినాలపల్లి గ్రామ పంచాయతీలోని అమ్మ పల్లి తండాకు చెందిన నిరంజన్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారం మాజీ సర్పంచ్ ద్యాపా నిఖిల్ రెడ్డి మృతుల పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఇరు కుటుంబాలకు 5000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, డిఎన్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర స్థాయి పెయింటింగ్ పోటీలో కన్సొలేషన్ బహుమతి

మల్దకల్ నవంబర్ 26 (జనంసాక్షి)
కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బిఈఈ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పెయింటింగ్ కాంపిటీషన్లో మల్దకల్ మండలం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతికి చెందిన అక్షయ అమ్మాయి కన్సోలేషన్ బహుమతికి ఎంపికైంది. ఇందులో భాగంగా 7500 రూపాయల నగదు ప్రశంసా పత్రాన్ని డైరెక్టర్ జనరల్ అభయ్ బాక్రె చేతుల మీద అందుకున్నారు. ఎంపికైన విద్యార్థిని డ్రాయింగ్ టీచర్ వీరన్న ని ప్రధానోపాధ్యాయులు నరేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియమ్మ,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.



# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీడీవో

ఉర్కొండ నవంబర్ 26 ( జనం సాక్షి ) :
ఉర్కొండ మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు కార్యక్రమం ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులను మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఉర్కొండపేట ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర రూ. 3.00 లక్షలతో నిర్మించు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులకు భూమి పూజ చేయడం జరిగింది. అలాగే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమృత్ సరోవర్ క్రింద ఎంపిక చేసిన జగబోయినపల్లి, బొమ్మరాసిపల్లి, రాచాలపల్లి చెరువుల దగ్గర పరిశుభ్రత పాటించు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణయ్య, లక్ష్మణ్ ఎంపీఓ, నర్సింహా ఏపీవో, కిషన్ ఈసి, రేణమ్మ, భారతమ్మ, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బిజినేపల్లి నవంబర్ 26 (జనం సాక్షి)
మండల కేంద్రానికి చెందిన మిద్దె బాలమయ్య 60 అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మంగళవారం మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీ టీసీ చీర్లం బాలస్వామి. మంగి కృపయ్య, సాకలి శీను, గుంపల రాములు, మంగి మురళి, ముల్గర పరశురాములు, వద్దే చెన్నయ్య. మిద్దె కురుమయ్య, మిద్దె నరసింహ తదితరులు ఉన్నారు.



# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

శ్రీరంగాపూర్ నవంబర్ 26(జనం సాక్షి)
వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నందు ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. శ్రీరంగాపూర్ మండలంకు సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందివ్వడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, తోట రవికుమార్, అంజి, పసుల రాజవర్ధన్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కల్వకుర్తి డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కల్వకుర్తి రూరల్ నవంబర్ 26 (జనంసాక్షి):
దేశ పౌరులకు న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటితో 75 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి అధ్యక్షతన అధ్యాపకులు రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ శర్వాణి మాట్లాడుతూ దేశంలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా ప్రతిఒక్కరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమని అన్నారు. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి హమారా సంవిధాన్, హమారా స్వాభిమాన్ అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఎంజెఆర్ ఆర్థిక సహాయం
## బిజెపి నాయకులు రాజేందర్ గౌడ్

ఉర్కొండ నవంబర్ 26 (జనం సాక్షి)
నిరుపేద కుటుంబాలకు ఆపద్బాంధవుడు బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అని బిజెపి సీనియర్ నాయకులు రాజేందర్ గౌడ్ అన్నారు. మాదారం గ్రామంలో జల్లి బంధిగెయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయాన్ని బిజెపి నాయకుల ద్వారా తెలుసుకున్న ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేస్తూ ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, యువకులు, ఎంజెఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# సమగ్ర సర్వే నిర్వహించి ఓట్లు తొలగించాలి

### బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి ఓదెల మాణిక్ రావు




సదాశివపేట నవంబర్ 26,(జనం సాక్షి)
పట్టణంలోని వివిధ వార్డులలో ఓటర్ల జాబితా నుండి ఓట్లు తొలగించే ముందు సమగ్ర సర్వే నిర్వహించి, పూర్తి సమాచారం సేకరించిన తర్వాత ఓటర్ల జాబితా నుండి ఓట్లను తొలగించాలని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్యరావు అన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వో వీరేశంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓదెల మాణిక్ రావు మాట్లాడుతూ కొందరు రాజకీయ నాయకులు వారి రాజకీయ లబ్ధి కోసం వార్డులో ఉన్న కొంత మంది ఓటర్లను తొలగించాలంటూ అధికారులకు కోరగా, వార్డులలో ఉన్న కొంతమంది ఓటర్లు వారి జీవనోపాధి కోసం ఇతర ఊర్లలో పని నిమిత్తం వెళ్లడం జరుగుతుందని, ఇంకొంతమంది ఇండ్లు కూలిపోయి పక్క వీధులలో రెంటుకుంటున్న వారి ఓట్లను తొలగించడం బాధాకరమని, ఓటు ప్రతి ఒక్కరి హక్కు అని, ఒకరి ఓటు ను తొలగించడం అంటే వారి ప్రజాస్వామ్య హక్కును కాలరాసినట్టు అని అన్నారు. అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవాలను తెలుసుకొని ఓటర్ జాబితా నుండి నిజంగా వారు లేనట్లయితే తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, బిజెపి నాయకులు శ్రీశైలం యాదవ్, అంజి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేర్యాల డివిజన్ సాధనకై అందరూ కలిసి రావాలి

### డివిజన్ జేఏసీ కో కన్వీనర్ ఒగ్గ రాజు, సంప్రదింపుల కమిటీ సమన్వయకర్త అందె బీరయ్య

కొమురవెల్లి (జనం సాక్షి)
చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈ ప్రాంత బిడ్డలుగా అందరూ కలిసి రావాలని డివిజన్ జేఏసీ కో కన్వీనర్ ఒగ్గ రాజు, జేఏసీ రాజకీయ వ్యవహారాల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్త అందె బీరయ్య లు పిలుపునిచ్చారు. 30వ తేదీన జరిగే ప్రజా సంకల్ప దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని వైశ్య సత్రంలో ఏర్పడి చేసిన సమావేశానికి మండల కన్వీనర్ చెరుకు రమణారెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలిమిట్ట మండలాల ప్రజలు 8 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు ధర్నాలు దీక్షలు వినతిపత్రాలు సమర్పించినా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఇష్టారాజ్యంగా ఇతర ప్రాంతాలలో కలిపి ప్రజల అవసరాల కోసం వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చేర్యాలకు తిరిగి పూర్వ వైభవం రావాలంటే రెవెన్యూ డివిజన్ సాధనే ఏకైక లక్ష్యం అని ఆ దిశగా అన్ని వర్గాల ప్రజలు ఈనెల 30న చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ అంబేద్కర్ సెంటర్ వద్ద తలపెట్టిన ప్రజా సంకల్ప దీక్షకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల కమిటీని ప్రకటించారు. జేఏసీ మండల కన్వీనర్ గా చెరుకు రమణారెడ్డి, కో కన్వీనర్ గా కుడిక్యాల బాల్ మోహన్, ర్యాకం ప్రభాకర్, మహిళా కన్వీనర్‌గా ఎల కనకలక్ష్మి, కో కన్వీనర్ గా దొంతర బొయిన లక్ష్మి, యూత్ కన్వీనర్‌గా సుంచు శ్రీనివాస్, కో కన్వీనర్ గా ఉప్పున వంశీకృష్ణ, జేఏసీ సలహాదారులుగా ఉప్పల చంద్రశేఖర్, దొడ్ల విష్ణు మూర్తి, మండల కార్యవర్గ సభ్యులుగా ఎరబోయిన స్వామి, మంకాల నాగేష్, ఎదుల గణేష్, మల్లం శ్రీనివాస్, మాట్ల కిషన్, సార్ల లింగం, ప్రసాద్ రెడ్డి, గంగుల ఐలయ్య, బుడిగ మధు, చింతల పరుశరాములు, కంకణాల దుర్గయ్య, దండు అన్వేష్, తాడూరి అన్నపూర్ణ, ఎండి రేష్మ, తాళ్లపల్లి వసంత, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఏఎంసీ డైరెక్టర్ తడక లింగమూర్తి, జేఏసీ మండల్ నాయకులు బూరుగు సత్తయ్య గౌడ్, తాడూరి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, విద్యార్థులకు అండగా షీటీం




సిద్దిపేట బ్యూరో నవంబర్ 26 (జనం సాక్షి)
సిద్దిపేట పట్టణ సిటిజన్ హై స్కూల్‌లో మంగళవారం రోజున పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు సిద్దిపేట షీటీం బృందం మహిళల రక్షణ చట్టాలు,షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సదస్సులో ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాలు,మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ లతో జాగ్రత్తల గురించి వివరించారు, అలాగే మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, షీటీమ్ బృందం మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ స్కూల్ డైరెక్టర్ సుధాకర్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

సిద్దిపేట టౌన్ నవంబర్ 26 (జనం సాక్షి)
సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగ ప్రియాంబుల్ ను చదివించడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ఎంతో విశిష్టత ఉందని పరిపాలన అంశాలే కాకుండా స్వేచ్ఛా, సమానత్వం, హక్కులు, సామాజిక, ఆర్థిక బేధాలు, వివక్ష లేకుండా ప్రజలను దేశాన్ని కలిపి ఉంచడంలో రాజ్యాంగానిది ఎంతో కీలక పాత్ర అని అన్నారు.




## ఘనంగా రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ వేడుకలు

సదాశివపేట నవంబర్ 26(జనం సాక్షి)
రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ వేడుకలు సదాశివపేటలో మంగళవారం నాడు మారేపల్లి సాయికుమార్, కోలు కుంద మోహన్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవల మరవలేనివని, కులమత బేధాలు పక్కన పెట్టి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుక్కల నాగరాజు, కిష్టాపురం రాజు, మారేపల్లి రమేష్, నిజాంపురం మాణిక్ రావు, చందాపూర్ రాజు, పూల హాజీ, విట్టల్ రెడ్డి పాల్గొన్నారు.

## గౌతుజి గూడ గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవం



తూప్రాన్ నవంబర్ 26(జనం సాక్షి)
భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మనోహరాబాద్ మండలంలోని గౌతుజి గూడ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తాసిల్దార్ కౌశిక ఏపీఓ ఆదినారాయణ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల విసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ పంచమి రేణు కుమార్, సెక్రెటరీ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ సీనియర్ మేటు నాగమణి, నాయకులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పండ్లతోట పెంపకంలో అధిక లాభాలు

### జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య



టేక్మాల్ నవంబర్ 26 (జనం సాక్షి)
పండ్ల తోట పెంపకంలో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు. ఉపాధిహామీ పథకం లో పండ్ల తోటల పెంపకం పెట్టుబడి లేకుండా దిగుబడి పొందాలని తెలిపారు. ఉపాధి పనుల జాతర రాజ్యాగ దినోత్సవం సందర్భంగా మంగళవారం కుసంగి గ్రామంలో మామిడి తోటల పెంపకం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ఈ పథకం లో పెట్టుబడులు లేకుండా రైతులు లాభం పొందాలని చాలా మంది రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ విట్టల్, ఏపిఓ పాల్, టి ఏ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, మాజీ సర్పంచ్ మొగుల్ రెడ్డి,ఎఫ్ ఏ అంజయ్య, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి



తూప్రాన్ నవంబర్ 26( జనం సాక్షి):
గురుకుల పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రత మరుగుదొడ్లు మూత్రశాలలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని జడ్పీ సీఈఓ ఎల్లయ్య ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. తూప్రాన్ మండలంలోని బాలికల వసతి గృహ పాఠశాల, బాలుర వసతి గృహ పాఠశాలను మండలం ప్రత్యేక అధికారి అయినటువంటి జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడి వంట శాలను పరిశీలించి విద్యార్థులకు పౌష్టికాహారం సరియైన సమయానికి అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు, మరుగు దొడ్లు మూత్రశాలలు శుభ్రంగా ఉండే విదంగా చర్యలు ఉండేలా చూసుకోవాలని ప్రిన్సిపాల్ కు ఆదేశించారు. నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు ఈ తనిఖీలో భాగంగా మండల ఎంపీడీఓ శేషాద్రి ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు



## మండల నాయి బ్రాహ్మణ ఐక్య వేదిక ఎన్నిక

**హత్నూర, నవంబర్ 26 (జనం సాక్షి)**

మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో మంగళవారం మండల నాయి బ్రాహ్మణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయి బ్రాహ్మణ నూతన ఐక్య వేదికను ఎన్నుకోవడం జరిగిందని ఐక్య వేదిక అధ్యక్షుడు వీరేశం నాయి తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా ఎల్లేష్ నాయి, ఉపాధ్యక్షులుగా రాములు నాయి, ప్రధాన కార్యదర్శిగా లింగం నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిక్షపతి నాయి, కోశాధికారిగా లక్ష్మణ్ నాయి, ముఖ్య సలహాదారులుగా నర్సింలు, వెంకటయ్య, కార్యదర్శులుగా దుర్గయ్య, వెంకటేష్, మహేష్, కార్యానిర్వాహకులుగా అనిల్, రమేష్, రాజేష్, సలహాదారులుగా నరెందర్, యాదుల్లా, నరేష్, నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు తెలిపారు.



## ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక ఎమ్మెల్యే

**దౌల్తాబాద్ నవంబర్ 26(జనం సాక్షి)**

దౌల్తాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయస్వామి సహిత శివ పంచాయతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక శాసనసభ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వేద పండితులందరూ పాటలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కార్యదర్శిపై ఎంపిడిఓకు ఫిర్యాదు

**మునిపల్లి,నవంబర్ 26(జనం సాక్షి ):**

మునిపల్లి మండలంలోని చిన్నచెల్మెడ కార్యదర్శి కిరణ్ కుమార్ పై గ్రామస్తులు ఎంపిడిఓకు ఫిర్యాదు చేశారు. విధులు నిర్లక్ష్యం చేస్తూ పట్టనట్టు వ్యవహరిస్తున్నాడని వారు ఆరోపించారు. గ్రామ సమస్యలను పరిష్కరించకుండ విధులను విస్మరిస్తున్నాడన్నారు. బోరు మోటార్లు కాలిపోయి నీటి సరఫరా కావడం లేదని కార్యదర్శిని సంప్రదిస్తే బడ్జెట్ లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని వాపోయారు. గ్రామంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో అడివయ్య, దత్తుగౌడ్, తుల్జరాం, శ్రీనివాస్, నరేష్,ఎల్లయ్య, రాజు, స్వరూప, నర్సిములు, యాదయ్య తదితరులు వున్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య కార్తీక వనమోత్సవం

**అచ్చంపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆకుతోట లక్ష్మీనారాయణ**

**అచ్చంపేట నవంబర్ 26 (జనం సాక్షి):**



అచ్చంపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన మహోత్సవ కార్యక్రమానికి జబర్దస్త్ ఆర్టిస్టులు హాజరై వివిధ స్కిట్లతో సందడి చేశారు. అచ్చంపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆకుతోట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమోత్సవ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా నేతల తో పాటు జబర్దస్త్ ఆర్టిస్టులు బుల్లెట్ భాస్కర్, సత్య శ్రీ నరేష్ ,శాంతి స్వరూప్ ,జితేంద్ర ,ప్రవంతీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్తిక వన మహోత్సవంలో భాగంగా మహిళలు ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ నేతలు శ్యాంసుందర్,.కర్మచెర్ల రమేష్ చంద్రకుమార్ పాల్గొన్నారు.

# మునిపల్లిలో 'మన ఊరిలో పనుల జాతర'

**రూ. 10 లక్షలతో అభివృద్ధి పనులు**

**ఏఎంసీ చైర్మన్ మంతూరు సుధాకర్ రెడ్డి**

**మునిపల్లి, నవంబర్ 26 (జనం సాక్షి)**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన మునిపల్లిలో ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు. 'మన ఊరిలో పనుల జాతర' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మునిపల్లి నుంచి పెద్ద గోపులారం వరకు రూ. 10 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మునిపల్లి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో మునిపల్లి మండలంలోని అన్ని గ్రామాల రోడ్ల సమస్యను మంత్రి సహాయ సహకారులతో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రామస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ బాలయ్య పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ మాజీ ఎంపీటీసీ యాదయ్య ,మాజీ ఉప్ప సర్పంచ్ ప్రభుదాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగన్న, రేగోటి నరేష్, తదితరులు పాల్గొన్నారు

# సిలువను తగలబెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**పోలీసులకు ఫిర్యాదు చేసిన క్రిస్టియన్లు**

**డీఎస్ సంజీవరావు**

**నారాయణఖేడ్: నవంబర్ 26 (జనం సాక్షి)**



నారాయణఖేడ్ మండలం నుంచి అనంతసాగర్ గ్రామం కు వెళ్లే మార్గంలో సత్యగామ గ్రామస్తులు చౌరస్తా వద్ద గతంలో సిలువను ఏర్పాటు చేశారు. రాత్రి క్రిస్టియన్లకు సంబంధించిన సిలువను కొంతమంది దుండగులు తగలబెట్టడం జరిగింది. దానికి నిరసనగా మంగళవారం దళిత కుల పోరాటసమితి సంఘం డి హెచ్ పి ఎస్ సంఘం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిహెచ్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పూప్పల అశోక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి వ్యక్తికి స్వేచ్ఛనిచ్చిందని మన దేశంలో అన్ని మతాలు సమానత్వమే అని తెలియజేశారు. కానీ ఈ గ్రామంలో గుర్తు తెలియని కొందరు వ్యక్తులు క్రిస్టియన్ల మనోభావాలు దెబ్బతీసేటట్లు సిలువను తగలబెట్టడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారికి చట్టపరమైన శిక్షణ విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ స్థలాన్ని ప్రభుత్వమే గుర్తించి ఇక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి క్రైస్తవులకు సిలువ కొరకు నిర్వహించిన ఈ ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని కోరారు. క్రైస్తవులు నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ లో దుండగులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. వివిధ గ్రామాల నుంచి అందరూ పాస్టర్లు డిఎస్ సంజీవన్ రావు, పాస్టర్ జాషువా, పాస్టర్ బాబురావు, పాస్టర్ ప్రకాష్, ఇమ్మానియేల్, గ్రామస్తులు సాయిలు, ప్రభాకర్, కుమార్, శ్రీనివాస్, విట్టల్, డిహెచ్‌పిఎస్ నాయకులు సతీష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు స్వెట్టర్లు పంపిణీ

**కోహీర్ నవంబర్26(జనం సాక్షి):**



కోహీర్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బందికి స్వెట్టార్లు పంపిణీ చేశారు. గత కొన్ని రోజులుగా కోహీర్ పట్టణంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా మాజీ ఎంపీటీసీ అన్నన్ జావేద్ తన సొంత డబ్బుతో కొనుగోలు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు అందక ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్న సిబ్బందికి ఎంతో కొంత మేలు చేయాలనే సంకల్పంతో స్వెట్టర్ల పంపిణీ చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ భారతి, నాయకులు ఎస్ కె జావేద్, మీర్ ముజఫర్ అలీ, మాజీద్, సర్వర్ ఫేరోజ్, ఫిర్దోస్, అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి

**టేక్మాల్ నవంబర్ 26 (జనం సాక్షి)**



నిలువ ఉన్న నీటిలో చెత్త, కుళ్లిపోయిన పచ్చిమిర్చి, ఎండిపోయిన కూరగాయలు బూజు పట్టిన టమాటాలు కస్తూర్బా ఎస్ఓపై ఆగ్రహం వ్యక్తం చేసిన మండల ప్రత్యేక అధికారి యాదయ్య. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి యాదయ్య టేక్మాల్ లోని వసతి గృహాలను ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. కస్తూర్బా హాస్టల్ లో ముదిరిన బెండకాయలు కుళ్లిపోయిన కూరగాయలు నిలువ ఉంచిన నీళ్లు, అస్తవ్యస్తమైన విద్యాబోధనతో పాటు పర్యవేక్షకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానంటూ మండల ప్రత్యేక అధికారి యాదయ్య అన్నారు. వారితో పాటు తహసిల్దార్ తులసిరామ్, ఎంపీడీవో విటల్, ఎంఈఓ సుజాత, పంచాయతీ కార్యదర్శి రాకేష్,వార్డెన బాలమని, లలిత, బాబు, లక్ష్మీ లతోపాటు ఉన్నారు.



## మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంఎల్ఏ పల్లా

**చేర్యాల నవంబర్ 26 (జనంసాక్షి):**

రజక కులస్తుల ఆరాధ్యదైవం మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, కల్యాణ వేడుకలు సోమ, మంగళవారాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డిని రజక సంఘం నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రజక కుల ఆరాధ్య దైవమైన మాడేలేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆ మడలేశ్వర స్వామి ఆశీస్సులు చేర్యాల పట్టణ ప్రాంత ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, బి.ఆర్.ఎస్. నాలుగు మండలాల యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, రాచకొండ శీనువాస్, తుమ్మలపల్లి కనకయ్య, బసవరాజు యాదగిరి, ఎర్రోళ్ల పరశురాములు, రాచకొండ సత్యం, బసవరాజు శ్రీశైలం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్తాల బాల్ నర్సయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్ మంగోలు చంటి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అనంతుల మల్లేశం, టౌన్ అధ్యక్షుడు ముస్తాల నాగేశ్వరరావు, వడ్లకొండ శ్రీనివాస్, వకులాభరణం నరసయ్య, కూరపాటి మధుసూదన్, పచ్చిమడ్ల సిద్ధిరాములు, పచ్చిమడ్ల మానస, గదరాజు చందు, కందుకూరి సిద్ధి లింగం, చింతల పర్శరాములు, పాక పరశురాములు, ఎన్నారెడ్డి, యాట బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు**

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 26 (జనంసాక్షి):**

కేంద్ర ప్రభుత్వము రైతు కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం,జాతీయ కమిటీల పిలుపుమేరకు మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు కార్మికులకు గిట్టుబాటు ధర



కల్పించి ఉపాధి హామీ పథకానికి సంబంధించిన బడ్జెట్ ను పెంచాలని అన్నారు.గతంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా వరి పత్తితో పాటు ఇతర పంటలకు బోనస్ డబ్బులను వెంటనే రిలీజ్ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కార్మికులతో పాటు రైతాంగానికి పెన్షన్స్ సౌకర్యము కనీసం 10,000/- రూపాయలను నిర్ణయించి అమలు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా రైతు కార్మికులకు నష్టం కలిగించే విధంగా ఉన్న 4 లేబర్ కోడ్ లను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి గ్రామీణ కార్మికులకు కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేసి రోజు కనీస వేతనం 600/- రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, ఏపీ మల్లయ్య, ఆంజనేయులు, కిషోర్, రైతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు



**పెబ్బేరు నవంబర్ 26 (జనం సాక్షి)**

ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం అని తెలంగాణలో అధికారంలోకి రావాలని ఉత్సాహంగా సభ్యత్వాలు ప్రారంభించారు. మంగళవారం పెబ్బేరు పురపాలక పరిధిలోని ప్రెస్ క్లబ్‌లో తెదేపా రాష్ట్ర నాయకులు రామన్ గౌడ్ మాట్లాడారు. సభ్యత్వాలు తీసుకొని పార్టీని బలోపేతం చేయాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కలిసి విజయం సాధించాలని కోరారు నిర్మాణాత్మక ప్రతి పక్షంగా పనిచేయాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులు సానుభూతిపరులకు, తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటినుండి మన ఓటు తెలుగుదేశం సైకిల్ గుర్తుకే. మన తెలంగాణ సమాజం రాజకీయంగా చైతన్యవంతమవడానికి దోహదం చేసి, శాంతిభద్రతలు నెలకొల్పి, అభివృద్ధి అక్షయపాత్ర సృష్టించిన మన తెలుగుదేశం పార్టీ కి, మన అధినాయకులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞత తెలుపుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం. అదే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం - 2024-26 అభివృద్ధే ధ్యేయంగా శ్రమిస్తూ, రెండు సార్లు ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన నాయకుడు నడిపిస్తున్న పార్టీ. రెండు సంవత్సరాలకు రూ. 100/- చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజు, సుబ్బయ్య గుప్తా, అలీమ్, రాజుశెట్టి, శ్రీహరి తిరుమలేష్, అఖిల్ పాల్గొన్నారు.

## అలంపూర్‌లో న్యాయ అవగాహన సదస్సు

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 26 (జనం సాక్షి)**

భారత రాజ్యాంగ 75వ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి, తాలూకా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మిథున్ తేజ ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ ప్రతి వ్యక్తి జీవితంలో చాల ముఖ్యమైన దశ అందులో ఇంటర్మీడియేట్ విద్య చక్కటి భవిషత్ కు పునాది అన్నారు. రాజ్యాంగంలో ప్రతి వ్యక్తి సమాజంలో ఎలా బతకాలో, ప్రతి వ్యక్తికీ స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించిందని అన్నారు. విద్యార్థి దశ నుండి రాజ్యాంగం కలిపించిన మౌలిక సూత్రాల పట్ల అవగాహన ఉండాలని కోరారు. ఈ చిత్రంలో కార్యక్రమంలో



బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్, సీనియర్ న్యాయవాది యూదుర్ బాషా, న్యాయవాదులు తిమ్మారెడ్డి ,శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి ,కిషన్ రావు ,కరుణాకర్ రావ్, వెంకటేష్, మధు, ఉమాపతి ,కళాశాల ప్రధానాచార్యులు పద్మావతి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి పిలుపుతో నర్సాయపల్లిలో బోనమెత్తిన జోగిని శ్యామల



అంగరంగ వైభవంగా జరిగాయి. జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తన స్వగ్రామమైన నర్సాయపల్లిలో ప్రతాప్ రెడ్డి పిలుపు మేరకు జోగిని శ్యామల ఈ ఉత్సవంలో పాల్గొని నెత్తిన బోనమెత్తి డప్పు చప్పులతో శివసత్తుల పూనకంలో ఊరేగింపుగా ఆలయానికి తరలి వెళ్లారు. బోనాలలో తెచ్చి నైవేద్యం అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతాప్ రెడ్డి తన స్వగ్రామంలో జరుగుతున్న కళ్యాణానికి ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో జనగామ నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొమ్మూరి సంస్థానం వారు, రెడ్డి సంఘం సభ్యులు, గ్రామస్తులు, రాజకీయ పార్టీల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కొమ్మూరి సంస్థానం ఆధ్వర్యంలో ఎల్లమ్మ కల్యాణం

**చేర్యాల నవంబర్ 26 (జనంసాక్షి):**

శ్రీ రేణుక ఎల్లమ్మ - జమదగ్ని కల్యాణ వేడుకలు మంగళవారం సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలో కొమ్మూరి సంస్థానం ఆధ్వర్యంలో వేడుకలు





## అమ్మభగవాన్ భక్తుల వనభోజనాలు

**వనపర్తి,నవంబర్26(జనంసాక్షి):**

అమ్మ భగవాన్ భక్త బృందం కరుణశ్రీ ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం చేపట్టారు.కార్తీక మాసం సందర్భంగా మాజీ కౌన్సిలర్ శారద అశోక్ అయ్యప్ప సన్నిధానం నందు ఉసిరి వృక్షానికి పూజలు నిర్వహించి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.తరుచుగా పూజలు, వ్రతాలు, నోములతో పాటు ఉపవాస దీక్షలు చేయడం వలన ప్రజల్లో భక్తి భావం పెరగడమే కాకుండా, మానసికంగా శారీరకంగా ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని అన్నారు. అనంతరం అమ్మ భగవాన్ భక్త బృందం వనభోజనాలు చేశారు.



## గ్రామాల్లో ఉపాధి జాతర

**రాజోలి, నవంబర్ 26 (జనంసాక్షి) :**

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనుల జాతర నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామంలో మంగళవారం మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి నారాయణమ్మ నర్సరీ, ఇంకుడు గుంతల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా గ్రామంలో పశువుల పాకలు, కాంపోస్ట్ గుంతలు, కోళ్ల ఫారాలు, పొలం బాటలతో, వ్యవసాయ పొలాలకు బాటలు, నర్సరీలు, కుంటలు, గ్రామీణ మౌలిక వసతులైన సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీలు, మొదలగు పనులను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్మించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జమ్మన్న, కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, దేవదాస్, అంగన్వాడీ టీచర్ శ్రీలత, రామకృష్ణ, ఆశ కార్యకర్త సావిత్రి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మాస్టర్ మైండ్

**పెబ్బేరు నవంబర్ 26 (జనం సాక్షి)**

కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన మాస్టర్ మైండ్ విద్యార్థులను పలువురు అభినందించారు. ఈనెల 24న జడ్చర్లలో నిర్వహించిన 20 నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ ఛాంపియన్షిప్‌లో పెబ్బేరుకు చెందిన సుమన్ కరాటే కిడ్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. పెబ్బేరు మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థి గుర్రం జోషిక. వెపన్స్ విభాగంలో గోల్డ్



మెడల్స్ సాధించి గ్రాండ్ ఛాంపియన్షిప్‌ను కైవసం చేసుకున్నారు. వీరికి మాస్టర్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ ఈర్లదిన్నె లావణ్య రంగారెడ్డి గ్రాండ్ ఛాంపియన్షిప్‌ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం కరాటే మాస్టర్ శ్రీనివాసులు, విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## మ్యాజిక్ సోపిట్‌ను పరిశీలిస్తున్న ఈజియస్ సిబ్బంది

**నర్వ (జనంసాక్షి):**
నర్వ మండల పరిధిలో శ్రీపురం గ్రామంలో నిన్న పింజారి రాజాసాబ్ ఇంటి దగ్గర ఈజియస్ సంబంధిత అధికారి, టెక్నీకల్ అసిస్టెంట్ గోపాల్, సోపిట్ నిర్మాణానికి 1.5 మీటర్ అడ్డం, 1.5 మీటర్ పొడవు 2 మీటర్ల లోతు కొలతలు ఇచ్చారు. గ్రామంలో ప్రతి ఇంటి దగ్గర సోపిట్ నిర్మించుకోవాలని దీని వలన ప్రభుత్వం నుండి ప్రతి సోపిట్ కీ 6200/- రూపాయలువస్తాయి. గ్రామ పంచాయతీ ద్యారా లేబర్ పేమెంట్ ద్యారా ఇస్తామని తెలిపారు. సోపిట్ నిర్మాణం వలన బుగర్భ జలాలు పెరుగుతాయని,మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంవలన అంటూ వ్యాధులు ప్రభాలకుండా ఉంటాయని తెలిపారు.ఎన్ఆర్ ఈజియస్ లో రైతులకు అవసరమైన పండ్ల తోటలు తీగజాతి మొక్కలు పెంచుకునే రైతులు నర్వ ఈజియస్ కార్యాలయంకీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపురం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్ వెంకటేషం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి ఇంట్లో తేనేటి విందుకు హాజరైన మాజీ శాసనమండలి సభ్యులు, ఎమ్మెల్యే

**మానవపాడు, నవంబర్ 26 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మంగళవారం దీక్ష దివాస్ కార్యక్రమం లో పాల్గొన్న అనంతరం,అలంపూర్ నియోజకవర్గ పరిధిలో.. ఎర్రవల్లి మండల కేంద్రంలో ఇటిక్యాల మండలం మాజీ ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి ఇంటి దగ్గర విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనమండలి సభ్యులు కర్నె ప్రభాకర్. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు.మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, వారితో పాటు. గంజిపేట రాజు, గద్వాల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శైలజ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50, లక్షల ఎక్సగ్రేషియా ఇవ్వాలి

### బిజెపి పార్టీ జిల్లా ఓబిసి కార్యదర్శి బెన్నూర్ ఆశన్న

**ఖిల్లా ఘనపురం నవంబర్ 26 (జనంసాక్షి)**



ఖిల్లా ఘనపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థి శైలజ 14 సంవత్సరాలు ఆసిఫాబాద్ జిల్లా వాకిడి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో శైలజ 9వ తరగతి చదువుతున్న విద్యర్థిని మృతి పట్ల పూర్తి స్థాయి విచారణ చెయ్యాలని బిజేపి పార్టీ జిల్లా ఓబిసి కార్యదర్శి బెన్నూరు ఆశన్న మంగళవారం తనా నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ,అనంతరం విలేకరులతో మాట్లాడుతూ..పాఠశాలలో కలుషిత ఆహారంతో తిని తీవ్ర అవస్థతకు గురై విరోచనాలు, వాంతులతో బాధపడుతున్న శైలజ ను ప్రభుత్వ ఆసుపత్రికి పాఠశాల సిబ్బంది చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. దాదాపు 20 రోజులు పాటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుంది, చికిత్సలో ఉండగా సోమవారం రాత్రి శైలజ చనిపోవడం జరిగింది. అని విషాదకరమైన విషయమని విద్యార్థిని ప్రాణాలను ప్రభుత్వ వైద్యులు కాపాడలేక పోయారు కేవలం విరోచనాలు, వంతులుతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచితే సరైనా వైద్యం అందాకా శైలజ మరణినిచింది, అని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని ఈ విషయంపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ చెయ్యాలని డిమాండ్ చేశారు. శైలజ కు తాగు న్యాయం చెయ్యాలని కోరారు. శైలజ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 50 ,లక్షల ఎక్సగ్రేషియా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వాలని కోరారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

## స్వేచ్ఛ సమానత్వం కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్

**కల్వకుర్తి నవంబర్ 26(జనం సాక్షి)**
కల్వకుర్తి మండలం కురుమిద్ద గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కురుమిద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని స్థానిక నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కురుమిద్ద అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి లిఖితపూర్కక రాజ్యాంగని అందించిన నాయకుడు విగ్రహాన్ని



ప్రతి ఊరిలో ఏర్పాటు చేసుకోవలని వారు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత దళిత బహుజనుల కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కురుమిద్ద అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం శుభసూచకమని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమిద్ద అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**మల్దకల్ నవంబర్ 26 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వనల్ల హన్మంతుసిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ మాట్లాడుతూగద్వాల ఎమ్మెల్యే సహకారంతో రూ.50 లక్షల ఎన్ఆర్ ఇజిఎస్ నిధుల నుండి మండల కేంద్రంలోని భక్తి మార్గం నుండి దేవాలయం వరకు వరకు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి వెంకటన్న, నాయకులు నరేందర్, నర్సింలు, యాకోబు, నరసింహ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,ఉప్పరి నారాయణ, తిమ్మరాజు, నాగరాజు, ప్రభాకర్, లక్ష్మన్న, పరుశరాముడు, చంద్రశేఖర రావు, పంచాయతీ రాజ్ డిఈ లక్ష్మన్న, ఏఈ బషీర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో చెరువులో పడి తల్లీ పిల్లలు మృతి

**వనపర్తి క్రైమ్ నవంబర్ 26 (జనంసాక్షి)**



అనుమానాస్పద స్థితిలో తల్లి పిల్లలు మృతి చెందిన ఘటన మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తాళ్లచెరువులో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం వనపర్తి పట్టణంలోని గణేష్ నగర్ కు చెందిన నఫీజ్ బేగం తన పిల్లలు హబీబ్, సనా బేగం లు చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై తెలిపారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చారకొండ, నవంబర్ 26 (జనంసాక్షి)**
మండలంలోని ఎర్రవెల్లిలో వెంకటయ్య గత కొన్ని రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ మంగళవారం కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు మాజీ ఎంపీటీసీ కొండల్, కాంగ్రెస్ నాయకులు నాగేశ్, హుస్సేన్, రాజు, బాల్ రాం దేవేందర్ తదితరులు ఉన్నారు.



## దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ క్యామ మల్లేష్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 2009 నవంబర్ 29 వ తేదీన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే ధ్యేయంగా చేపట్టిన దీక్ష తో అప్పటి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేయడం జరిగిందనీ, ఈ చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ పార్టీ నవంబర్ 29 వ తేదీన పార్టీ కార్యాలయంలో చేపట్టనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, మాజీ మూడ చైర్మన్ గంజి వెంకన్న, మాజీ గిరిజన ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ వాల్యా నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, బస్వరాజు, సత్యనారాయణ, ప్రభాకర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ సద్వినియోగం చేసుకోవాలి

### చారకొండ ఏపీవో లక్ష్మయ్య

**చారకొండ, నవంబర్ 26 (జనంసాక్షి)**
జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో లక్ష్మయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉపాధిహామీ పనులో భాగంగా వంద రోజులు పూర్తి చేసిన కూలీలకు శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా ఏపీవో లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు జాబ్ కార్డు ఉన్న వారు తప్పకుండా వంద రోజులు పని పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు ఎల్లయ్య, అల్లాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ రాధమ్మ, కూలీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ ఈ మూడు నగరాలు అభివృద్ధి చెందినంత మాత్రాన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిననట్లా అని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు 14 ఎమ్మెల్యేలకు గాను 12 మందిని ఎమ్మెల్యేలుగా గెలిపించి, మా ప్రాంతపు బిడ్డను ముఖ్యమంత్రిని చేస్తే, ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని మక్తల్, గద్వాల్, నారాయణపేట అలాగే మెదక్ లోని నారాయణఖేడ్ లాంటి ప్రాంతాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకూడదా అని కేటీఆర్ ను సూటిగా




ప్రశ్నించారు. కొడంగల్ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ ప్రాంతపు బిడ్డ గా అక్కడ కొన్ని కంపెనీలు ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ ఏరియా గా అభివృద్ధి చేసి మా బిడ్డలకు ఉద్యోగాలు కల్పించేందుకు, 1300 ఎకరాలను రైతుల నుంచి సేకరించేందుకు జిల్లా అధికారులు, కలెక్టర్ పోతే కుట్రలు చేసి జిల్లా కలెక్టర్ పైన దాడి చేయడం నిజం కాదా అని ఆయన మండిపడ్డారు. రాజకీయంగా మరీ ఇంత దిగజారాల కేటీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ లో ఎన్ని వందల వేల కంపెనీలు తెచ్చారో మాకు తెలుసని, అప్పుడు అక్కడి రైతుల నుంచి భూములు మీరు సేకరించకుండానే కంపెనీలు ఏర్పాటు చేశారాఅన్నారు. వెనుకబడిన మహబూబ్ నగర్ లో కూడా ఉద్యోగ కల్పన జరగవద్దా, వెనక బడిన ఈ మహబూబ్ నగర్ ప్రాంతం ప్రజలు ఇంకా దుబాయ్ లాంటి ప్రాంతాలకే వలసపోవా అని ఆయన ప్రశ్నించారు. రైతులతో మాట్లాడి భూసేకరణ చేపట్టి, మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తుంటే కేటీఆర్ మాత్రం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయాలని కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఎస్సి, ఎస్టీ, బీసీ గురుకులాలకు పదేళ్లలో స్వంత భవనాలు లేకపోవడం దురదృష్టకరమని, వచ్చే రెండు సంవత్సరాల్లో స్వంత భవనాలు నిర్మించుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై క్కడం కాదని, మీ పదేళ్ల పాలన కంటే మా పది నెలల పాలనే అద్భుతంగా ఉందని రైతులు పండుగ చేసుకుంటున్నారని, అందుకే ఈనెల 30న లక్షలాది మంది రైతులతో మహబూబ్ నగర్లో రైతు పండుగ జరుపుకుంటున్నామని అన్నారు.



# జూనియర్ కళాశాల లెక్చరర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన జనగం శ్రీదేవి

**వీపనగండ్ల, నవంబర్ 26 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో సీసీగా పనిచేస్తున్న జనగం వీరయ్య సోదరి జనగం శ్రీదేవి ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ ఫలితాల లో జూనియర్ కళాశాల అధ్యాపకురాలిగా ఆర్థిక శాస్త్ర విభాగంలో ఎంపికయ్యారు. ఇంట్లో ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోయినా పట్టుదలతో ఏకాగ్రతతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గ్రామ ప్రజలు సంతోష వ్యక్తం చేశారు. ఇంతకుముందు కేజీబీవీ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ప్రణాళిక ప్రకారం చదివి గ్రూప్ పరీక్షలో జూనియర్ కళాశాల అధ్యాపకురాలుగా ఉద్యోగం సాధించిన పట్ల చాలా సంతోషంగా ఉందని నాకు సహకరించిన బంధువులకు, పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య

## కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం

## మైనారిటీ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 26(జనంసాక్షి):**



ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలను తహసిల్దార్ ఇబ్రహీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోని మరుగుదొడ్లు,స్టోర్ రూంతో పాటు విద్యార్థినులు నిద్రించే వసతిగృహం గదులు,వడ్డించే బియ్యం నాణ్యత,వంట గదిలోని పరిసరాలు, వండిన వంటకాలను తహసిల్దార్ ఇబ్రహీం పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థినుల పట్ల సిబ్బంది శ్రద్ధ వహిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.గురుకులాలలో విద్యార్థులకు అందించే భోజనం విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చక్కగా విద్యనభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంట మైనార్టీ గురుకుల పాఠశాల వార్డెన్‌తో పాటు సిబ్బంది ఉన్నారు..



# మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు

## ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు

**మఖ్తల్ నవంబర్ 26 (జనంసాక్షి)**

ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ప్రధాన రహదారిపై ఎస్సై కృష్ణంరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. వాహనదాలకు సూచించారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచనలు చేశారు.

# ప్రజల చూపు బీజేపీ వైపు..!

## బీజేపీ రాష్ట్ర నాయకులు పురుషోత్తం రెడ్డి

**వనపర్తి రూరల్ నవంబర్ 26(జనంసాక్షి)**

ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని రాబోయే ఎన్నికలు బీజేపీ వే అని బీజేపీ రాష్ట్ర నాయకులు పురుషోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ ఆదేశానుసారం వనపర్తి మండలం అంకుర్ ,చిమన గుంటపల్లి గ్రామాలలో పోలింగ్ బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి హాజరయ్యారు. అనంతరం కమిటీ లను ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వనపర్తి రూరల్ మండలంలోని అంకూరు గ్రామంలో ఒక పోలింగ్ బూత్ కమిటీ ,చీమన గుంటుపల్లి గ్రామంలో మూడు పోలింగ్ బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. బిజెపి పార్టీ రాజ్యాంగ నియామవళి ప్రకారం 6 సంవత్సరాలకు ఒకసారి జరిగే ప్రాథమిక సభ్యత్వ నమోదు మూడేళ్లకు ఒకసారి పోలింగ్ బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని గత పార్లమెంటు ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలిచిన 63,000 మంది ఓటర్ల గాను 50 శాతం అనగా ప్రతి రెండవ ఓటరును బిజెపి ప్రాథమిక సభ్యునిగా సభ్యత్వ నమోదు చేయించడం జరిగిందని 200 సభ్యత్వాలు చేసి అర్హత కలిగిన



పోలింగ్ బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే అంకురు గ్రామంలో 83వ పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షునిగా బీసీ రెడ్డి చిమన గుంటపల్లి 86వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా డి.సత్యనారాయణ రావు కార్యదర్శిగా జె.బాలరాజు 87వ బూత్ అధ్యక్షునిగా కందూరి చిన్నయ్య యాదవ్ కార్యదర్శిగా మేడమోని కుమార్ 89వ బూత్ కమిటీ అధ్యక్షునిగా కావలి కరుణాకర్ కార్యదర్శిగా బి. స్వామి లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మండల ఇన్చార్జి పెద్దిరాజు మండల అధ్యక్షులు సంద వెంకటేష్, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, వాకిటి నిలేందర్, మధుసూదన్ రెడ్డి, జయంత్ రాజేష్ కుమార్ కర్ణాకర్ బాలరాజు, స్వామి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నాస్ పరీక్షలలో విద్యార్థులు ప్రతిభ కనబర్చాలి



## మండల విద్యాధికారి జయశంకర్

**ఖిల్లా ఘనాపురం నవంబర్ 26 (జనంసాక్షి)**

ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని మానాజీపేట ఎంపిపిఎస్, పాఠశాల, హరిజన వాడ యు,పి,ఎస్, మల్కాపూర్ పాఠశాలలను మంగళవారం మండల విద్యాధికారి జయశంకర్ ప్రత్యేక అధికారి సుధీర్ కుమార్ రెడ్డి మండల నోడల్ అధికారి లక్ష్మీకాంత్ లు విజిట్ చేయడం జరిగింది. పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన జయశంకర్ మధ్యాహ్న భోజనంలో వారు తినే ఆహారం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం, జరిగింది విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనాన్ని సిబ్బంది తో కలసి భోజనం చేయడం జరిగింది .అనంతరం మధ్యాహ్న భోజన వంట కార్మికులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి అనంతరం ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి డిసెంబర్ 4న జరిగే నాస్ పరీక్షకు విద్యార్థులను ఇప్పటినుండే ప్రతిరోజు ఒక ప్రత్యేక తరగతి తీసుకొని పరీక్షకు సన్నద్ధులు చేయాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు మరియు సీఆర్‌పి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తికి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ రాక

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు

**వనపర్తి టౌన్ నవంబర్ 26 (జనంసాక్షి)**



వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్‌లో భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించబోయే జిల్లా యువ మోర్చా సమావేశానికి భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ జిల్లా అధ్యక్షుడు డి నారాయణ హాజరుకానున్నారని యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు తెలియజేశారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు రాష్ట్ర మరియు జిల్లా కమిటీ నాయకులు యువ మోర్చా మండల కమిటీ అధ్యక్షులు పదాధికారులు కార్యవర్గ సభ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ స్వప్న

**హత్నూర, నవంబర్ 26 (జనం సాక్షి)**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ స్వప్న అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జూనియర్ కళాశాల హత్నూర వసతి గృహాన్ని మంగళవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న వంటకాలను పరిశీలించారు. విద్యార్థులకందించే ఆహారం విషయంలో నిర్వాహకులు నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. అనంతరం అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నవాబ్ పేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ యూసుఫ్ తదితరులు ఉన్నారు.



## నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదు

**ఝరాసంగం,నవంబర్ 26(జనం సాక్షి):**

మండల కేంద్రములోని మహాత్మ జ్యోతి బాపులే బాలికల గురుకుల పాఠశాల,కళాశాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తహశీల్దార్ తిరుమలరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల కోసం వాడుతున్న వంట సామాగ్రిని, బియ్యం రికార్డులను పరిశీలించారు. భోజనానికి నాణ్యమైన సరుకులను వినియోగించాలని సిబ్బందిని ఆదేశించారు. వంట సామాగ్రికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్ పది రోజుల నుండి రిజిస్టర్‌లో నమోదు చేయలేదని సిబ్బందిని ఆరా తీశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లేకపోవడంతో సిబ్బందిని అడగగా సంగారెడ్డిలో సమావేశానికి వెళ్లారని తెలిపారు. సమావేశానికి వెళ్ళినట్లు రిజిస్టర్లో నమోదు చేయాలి కదా అని సిబ్బందిని ఆరా తీశారు. ఉపాధ్యాయులు సెలవుల్లో ఉన్న కూడా నమోదు చేస్తున్నారని, ప్రధానోపాధ్యాయులు సరిగా విధులకు హాజరవ్వడం లేదు విధులలో నిర్లక్ష్యం తగదన్నారు. ఉన్నత అధికారులకు సమాచారం అందజేస్తామని తహసిల్దార్ తిరుమల రావు పేర్కొన్నారు.

# బాధిత రైతులకు న్యాయం చేయండి

### గ్రామ భూ బాధిత రైతులు

**కృష్ణ, నవంబర్ 25 (జనంసాక్షి)**

భూములు కోల్పోయిన రైతులపై దౌర్జన్యం ప్రదర్శించిన ఎస్సై ను వెంటనే సస్పెండ్ చేయాలని బాధిత రైతులు మంగళవారం సాయంత్రం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండగా 1988 సంవత్సరంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అసైన్మెంట్ కమిటీ ద్వారా కృష్ణ మండలం పరిధిలోని మురహరదొడ్డి గ్రామ శివారులో 10 ఎకరాల 12 గుంటల భూమిని ప్రభుత్వం తిమ్మక్క, చట్టే శాంతప్ప, బసవరాజ్, ముగ్గురికి 7 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇచ్చింది దీంతో కుటుంబాలు సేద్యం చేసుకుంటూ జీవనోపాధి గ్రామస్తులు పొట్టకూటి కోసం ముంబైకి వలస వెళ్లడంతో ఇదే అదునుగా భావించి మాజీ డి ఐ జి లక్ష్మీనారాయణ మధ్యవర్తుల పేర్లు మీద ఆక్రమణ చేసుకొని సేద్యం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సమగ్ర భూ సర్వే ధరణి ద్వారా స్థానికులకు తమ భూములు ఉన్నట్టుగా గుర్తించి రెవెన్యూ ద్వారా పత్రాలను స్వాధీనం చేసుకుని భూమిని కుటుంబ సభ్యులు సిద్ధం చేసుకునేందుకు వెళ్ళగా స్థానికంగా ఉన్న ఎస్సై మాజీ డిఐజి లక్ష్మీనారాయణ పోలీసులను



ఉసిగొలిపి రైతులపై దాడులు కేసులు నమోదు చేయడమే కాకుండా అర్ధరాత్రి పూట భూములు కోల్పోయిన రైతులకు బేరాలు కుదుర్చుకోవాలని ఫోన్లు చేస్తూ బెదిరిస్తున్న ఎస్సై పై మరియు మాజీ డీఐజీ లక్ష్మీనారాయణపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీలకు ప్రజావాణిలో గుడేబల్లూరు గ్రామానికి చెందిన భూములు కోల్పోయిన రైతులు ఫిర్యాదు చేయడంపై స్పందించిన జిల్లా ఎస్పీ, సంఘటన స్థలానికి డి.ఎస్.పి ఎన్ లింగయ్య వెళ్లి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం గులేబల్లూర్ గ్రామ పరిధిలోని టై రోడ్ దగ్గర డిఎస్పి లింగయ్య భూములు కోల్పోయిన రైతుల వద్ద క్షేత్రస్థాయిలో విచారణ నిమిత్తం వచ్చిన డిఎస్పి ని బాధితులు తమ బాధను వ్యక్తం చేసే సమయంలో స్థానిక ఎస్సై నవిద్ తమ పై అధికారులు డి.ఎస్.పి ఎదుటనే బాధితుల్ని సార్ ఉన్నారు లేకపోతే మీ సంగతి అని చెప్పడంపై డిఎస్పి లింగయ్య ఎస్సైని సమాధానం చేశారు దీంతో స్థానికులు ఎస్ఐపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఎస్సైని సస్పెండ్ చేసి భూముల ఆక్రమించుకున్న భూస్వాముల నుంచి తమ భూములను అప్పగించాలని డీఎస్పీ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూబాధిత రైతులు ఉన్నారు మంగళవారం నారాయణపేట డిఎస్పి లింగయ్య విచారణ చేపట్టారు ఈ సందర్భంగా గ్రామ శివారులోని భూములను పరిశీలించి తగు చర్యలు చేపడతామని వెల్లడించారు, ఈ సందర్భంగా నాయకులు రైతులు మాట్లాడుతూ భూమిలో విషయంలో పోలీసులు మరియు రెవెన్యూ యంత్రాంగం మాజీ డిఐజికి వత్తాసు పలుకుతున్నారని, దీంట్లో భాగంగా రైతుల పైన కేసులో కూడా బనయించారని అయితే బాధితుల రైతులు ఫిర్యాదును మాత్రం తీసుకోలేకపోతు న్నారని దీన్ని బట్టి పోలీసు వ్యవస్థ ఎవరి వెంట ఉందని స్పష్టంగా అర్థం అవుతుందని తెలియజేశారు, వెంటనే తమ భూములకు పట్టాలు తమ పేర్ల మీద అమలు చేయాలని ఈ భూములను అక్రమంగా దినాముల పేరు మీద చేసుకున్న మాజీ డిఐజి పై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా నాయకులు సోమశేఖర్ గౌడ్, మజ్జిగ సురేష్, ఆర్ వెంకటేష్, ఎంపిటిసి కొంకల్ వెంకటేష్, వీరేష్, గ్రామ రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీలకు జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచాలి

### తెలంగాణ బీసీ మహా సభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 26 (జనంసాక్షి):**

బీసీలకు జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రభుత్వం రిజర్వేషన్లను పెంచాలని తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. బీసీల సామాజిక,ఆర్థిక, రాజకీయ విద్యాపరంగా ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం హైదరాబాద్ నగరంలోని బీసీ కమీషన్ కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ విచారణ వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్,రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులకు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్యా,ఆర్థిక రాజకీయపరంగా ప్రభుత్వం రిజర్వేషన్లను కల్పించాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక బడ్జెట్ లో 50% శాతం బీసీలకు కేటాయించాలని కోరారు.బీసీలకు చట్టసభలతో పాటు శాసనసభలో జనాభా కనుకూలంగా రిజర్వేషన్లు పెంచి ప్రభుత్వ కాంట్రాక్ట్ లలో బీసీలకు 42 శాతం అవకాశాలు కల్పించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో బీసీలకు ఉచితంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి అన్ని గురుకులల్లో 50 శాతం అడ్మిషన్స్ ఇవ్వాలని



డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వినతిపత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు అనిల్, దారమోని గణేష్, రమేష్ గౌడ్, సిద్ధమోని నరేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# ఈ తీర్పు ఈవీఎంల విశ్వసనీయతకు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందనడానికి నిదర్శనం

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఈవిఎంలపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఏ. పాల్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టి వేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరాల్ లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించి, ఈవిఎంల ట్యాంపరింగ్‌కు సంబంధించిన వాదనలను తిరస్కరించింది. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవిఎంల విశ్వసనీయతను ప్రశ్నించడం తగదని స్పష్టం చేసింది. ఎన్నికల్లో గెలిచినప్పుడు



ఈవిఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమానం వ్యక్తం చేయరని, కానీ ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరిగిందని అనడం సరైన దృష్టికోణం కాదని ధర్మాసనం వ్యాఖ్యానించిందన్నారు. ఈ తీర్పు ఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా,ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు.

# ప్రభుత్వ పాఠశాలపై దౌర్జన్యకాండ

అయితే పాఠశాల హెచ్ఎం దాతలను సంప్రదించడంతో శివంపేట మాజీ సర్పంచ్ పూ లిమామిడి స్రవంతి నవీన్ గుప్తా ముందుకు వచ్చి తన సొంత డబ్బులు లక్షల రూపాయలు వెచ్చించి, మోడల్ స్కూల్ మాదిరిగా ముస్తాబు చేస్తూ, ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు. ఇటీవల కాలంలో అన్ని పనులు పూర్తిచేసి పెయింటింగ్ పనులు సైతం కంప్లీట్ చేశారు. ఈ పాఠశాలను ప్రారంభించుకోవడానికి వారం రోజుల గడువు ను సైతం పెట్టుకున్నారు. అయితే ఇది జీర్ణించుకోలేని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి పాఠశాల లోనికి ప్రవేశించి తాళాలు విరగగొట్టి, తలుపులు ధ్వంసం చేసి అలాగే పాఠశాల ప్రహరీ గోడలపై అద్భుతంగా రంగురంగుల పెయింట్‌లతో తీర్చిదిద్దిన భారత స్వాతంత్ర పోరాట జాతీయ నాయకుల చిత్రపటాలపై నల్ల రంగును పోశారు. ఆ తర్వాత తరగతి గదులలో ఉన్న గ్రీన్ బోర్డులను ధ్వంసం చేశారు. సొంత డబ్బుతో గ్రామంలో మంచి పనులు చేస్తుంటే, అభివృద్ధికి సహకరించకపోగా చేస్తున్న అభివృద్ధికి అడ్డుకట్ట వేయాలని, పనులను చూసి ఓర్వలేనివారు పేద విద్యార్థుల కోసం చేస్తున్న పాఠశాల పునరుద్ధరణ పనులను స్తంభింప చేయాలని ఉద్దేశంతో ఇటువంటి ఆటంకాలు సృష్టిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. పాఠశాల మరుగుదొడ్లు జాతీయ నాయకుల చిత్రపటాలపై నల్ల రంగు పోయడాలు, పాఠశాల మరుగుదొడ్లకు సంబంధించిన కుళాయిలను ధ్వంసం, పాఠశాల కార్యాలయం తాళం ధ్వంసం చేసి కార్యాలయంలోకి ప్రవేశించడమే కాకుండా అల్మారాలో ఉన్న వస్తువులను సైతం కొన్ని కనిపించడం లేదని పాఠశాల హెచ్ఎం పాఠశాల పరిశీలనకు వచ్చిన శివంపేట ఏఎస్ఐ శ్రీనివాస్ తో చెప్పారు. హెచ్ఎం ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తామని ఏఎస్ఐ తెలిపారు.

# యాసంగి నారులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు

## కెవికె శాస్త్రవేత్త ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 26 (జనం సాక్షి):**
కెవికే శాస్త్రవేత్త ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు.... సౌమ్య రెడ్డి, లహరి రెడ్డి, శ్రీజ రెడ్డి, స్నేహ, శివాని నర్సాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. యాసంగి నారులో నారు పోసే ముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి. దమ్ము చేసిన నారుమల్లకు కిలో విత్తనానికి లీటర్ నీటికి 1 గ్రాము కార్బెండజిమ్ కలిపిన ద్రవంలో 24 గంటలు నానబెట్టి తరువాత మండేకట్టిన మొలకలను నారుమడిలో చల్లుకోవాలి. ఒక ఎకరం పొలం నాటుకోవడానికి రెండు గుంటల్లో సన్న రకాలు అయితే 20 కిలోలు, దొడ్డు రకాలు అయితే 25 కిలోలు ఎత్తు మడులు పై చల్లుకోవాలి. రెండు గుంటలు నారుమడికి 2 కిలోల నత్రజని (1 కిలో విత్తనం చల్లే ముందు, మరొక కిలో విత్తిన 12 నుండి 14 రోజులకు),



2 కిలో భాస్వరం మరియు 1 కిలో పోటాష్ ఇచ్చే ఎరువులను దుక్కిలో వేసుకోవాలి. వీటితోపాటు రెండు క్వింటాళ్ల కోళ్ల ఎరువు లేదా గొర్రెల ఎరువు లేదా వర్మీ కంపోస్ట్ ని వేసి కలియ దున్నుకోవాలి. నారు ఆరోగ్యంగా పెరగడానికి పై పాటుగా యూరియా వేసినప్పుడు ఒక కిలో యూరియాకి రెండు గ్రాముల కార్బెండజిమ్ ం మంకోజేబ్ కలిపి వేసుకోవాలి. ములక కట్టిన విత్తనాన్ని చల్లి వారం పాటు ఆరుతడులు ఇచ్చి మొక్క దశలో పలుచగా నీరు ఉంచాలి జింకులోప సవరణకు లీటర్ నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపి ద్రవణాన్ని పిచికారి చేయాలి. చలి సమస్యను అధిగమించడానికి నారుమల్ల పైన ఇనుప చువ్వలు లేదా వెదురు కర్రలతో కూతమిచ్చి పైన పలుచని పాలిదిన్ షీట్ లేదా పాలీ వుమెన్ యూరియా బస్తాలతో తయారు చేసిన పట్టాలతో సాయంత్రం వేళలు కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేయాలి.రాత్రి వేళలో నీరు నిండుగా ఉంచి తెల్లవారుజామును తీసివేసి కొత్తనీరు పెట్టాలి. ఊద, ఒడిపిలి వంటి గడ్డి జాతి కలుపు నివారణకు విత్తిన 15 నుండి 20 రోజులకు సైహలోఫాఫ్ – పి – బ్యూటైల్ 1.5 మీ. లి. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కోడును నివారించడానికి నారు పీకే వారం రోజుల ముందు ఎకరాకి సరిపోయే నారుమడికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు లేదా ఫిప్రోనిల్ 0.3 జి ఏ 600 గ్రాములు ఇసుక లో కలిపి చలుకొని పలుచగా నీరు ఉంచాలి. అలాగే నారుమడిలో అగ్గి తెగులు లక్షణాలు గమనించిన వెంటనే ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లేదా ఐసోప్రోథియాలోన్ 1.5 మిల్లీలీటర్ లేదా కాసుగామైసిన్ 2.5 మిల్లీలీటర్ / లీటర్ నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాలని సూచించారు.

# రైతుల గోస పట్టించుకోని విద్యుత్ అధికారులు



## ఒక్కకరెంటు పోలు కొరకు డీఈని అడగమన్న చిలప్ చేడ్ ఏఈ

**చిలప్ చేడ్ నవంబర్ 26 (జనంసాక్షి)**
మండల పరిధిలోని గంగారం సబ్ స్టేషన్ వద్ద ఒక అగ్రికల్చర్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న విద్యుత్ తీగలు లూజు అయ్యి వరి ధాన్యం లారీలకు తగులు తున్నవని ఇరు గ్రామాల రైతులు సంబంధిత విద్యుత్ లైన్ మెన్ స్వామికి తెలియజేయగా వారు స్పందించి అక్కడ నిజంగానే ఒక లూస్ పోల్ అవసరం ఉన్నది ఇట్టి విషయాన్ని సంబంధిత ఏఈకి తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని లైన్ మెన్ రైతులకు తెలియజేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని కరెంటు ఏఈ దృష్టికి తీసుకువెళ్లి దాదాపుగా 15 రోజులవుతున్న ఇప్పటివరకు స్పందించడం లేదు. స్వయంగా రైతులు కూడా ఏఈతో ఫోన్లో మాట్లాడి సమాచారం ఇవ్వగా మేము పర్సనల్‌గా పాయింట్ విజిట్ చేసి మరుసటి రోజు అక్కడ పోల్ వేయిస్తామని చెప్పి ఇప్పటివరకు అక్కడకు వచ్చి చూసిన దాకలలు లేవు. మళ్లీ తిరిగి ఏఈకి ఫోన్ ద్వార సార్ ఇక్కడకు వచ్చి చూసి కరెంటు పోలు వేస్తామన్నారు కదా అని అడగగా ఏఈ నాకు సంబంధం లేదు డిఈకి అడగండి అని సమాధానం ఇవ్వడం జరుగుతుంది. రైతులు వరి ధాన్యం లారీల వెంబడి రాత్రి 12,1,2,గంటల సమయములలో లారీల వెంబడి వెళ్లి వైర్లను పైకి తీసి లారీలను పంపాల్సివస్తుంది అన్ని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు మా గ్రామాల నుండి వరి ధాన్యం సగం తరలించడం జరిగింది అయినా కూడా ఇప్పటివరకు విద్యుత్ ఏఈ గారు స్పందించడం లేదు ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టవలసిందిగా ఆయా గ్రామాల రైతులు కోరుచున్నారు.

# శబరిమలకు పయనమైన అయ్యప్ప స్వాములు

**హత్నూర నవంబర్ 26 (జనం సాక్షి)**
ఆంజనేయులు గురు స్వామి ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరారు.మండలంలోని నస్తీపూర్ శ్రీరామ కాలనిలో కొలువై దీరిన శ్రీ రామాలయం సన్నిధానంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించి శబరిమల యాత్రకు పయనమయ్యారు.అయ్యప్ప మాల ధరించి 41 రోజుల పాటు ఉదయం,సాయంత్రం ఎంతో నియమ నిష్టలతో అయ్యప్ప స్వామిని పూజించిన స్వాములు ఆ మణికంఠున్ని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.అలాగే కన్నయ్య గురుస్వామి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ శివాలయం నుండి అయ్యప్ప మాలాధరులు ఇరుముడితో శబరికి బయలుదేరారు.కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



# ఈవియంలు అత్యంత సురక్షితం

నాయకులు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంలు కరెక్టే అని చెప్పడం, ఓటమిపాలైనప్పుడు మాత్రమే ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేయడం కరెక్ట్ కాదని"న్యాయస్థానం పేర్కొన్నట్లు తెలియజేశారు. ఈ తీర్పు ఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా,ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘం పై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.

# విద్యార్థులు మరణించినా ప్రభుత్వం స్పందించదా..?

ప్రభుత్వంలోని అనేక శాఖల మీద పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన అన్నారు. గురుకులాల్లో జరుగుతున్న సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు నాణ్యమైన చికిత్స అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోని విద్యార్థులకు భద్రత,తల్లితండ్రులకు భరోసా కల్పించాలని కోరారు.

# హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**కోహీర్ నవంబర్26(జనం సాక్షి)**



కలెక్టర్ క్రాంతి ఆదేశం మేరకు కోహీర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్ ను సోమవారం రాత్రి మండల స్థాయి అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, స్టోర్ రూం, మరుగుదొడ్లు మూత్రశాలలు పరిశీలించారు. మెనూ అమలు గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బాల శంకర్, మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్, ఆర్ ఐ సత్యనారాయణ, రెసిడెన్సియల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆలియా ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

**రాయికోడు, నవంబర్ 26 (జనం సాక్షి)**



మండల కేంద్రమైన రాయికోడ్ లోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కేదార్నాథ్ పాటిల్, ఎం యేసయ్య, వైస్ చైర్మన్ వినయ్ కుమార్‌లతో కలిసి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో మండలంలోని పాఠశాలలు గ్రామీణ రోడ్లు సిసి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు అంతకుముందు శంషుద్దీన్ పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరిలో పనులు జాతర కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్, ఎంపీవో అంజలి దేవి,ఎన్ ఆర్ జి ఎస్ ఏపీవో రమేష్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపిటిసి మహంకాళి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

# పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మీ

**అల్లాదుర్గం నవంబర్ 26 (జనంసాక్షి)**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో పనికి ఆహారం సంబంధించిన పనులను మంగళవారం వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి ప్రారంభించారు. సందర్భంగా అల్లాదుర్గం మండలంలోని సీతా నగర్, రాంపూర్ పంచాయతీలో గ్రామ నర్సరీ ప్రారంభించారు. అల్లాదుర్గం పంచాయతీ పరిధిలో పశువుల పాకను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, అల్లాదుర్గం ప్రత్యేక అధికారి శంకర్, ఏపీ ఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్, తుకారం, అనిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు బాలకిషన్, జైపాల్ ,బేతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 26( జనం సాక్షి)**
భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్ర అంబెద్కర్ స్టడీ సర్కిల్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పంబల దుర్గాప్రసాద్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రూపేష్ హాజరైనారు. కార్యక్రమంలో ఎస్పీ చేతుల మీదుగా భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి. రామారావు,పోటీ పరీక్షల కన్వీనర్ కె. కృష్ణ కుమార్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ మెంబెర్ దుర్గాప్రసాద్, అంబెద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపూర్ జగన్, గౌరవ పెద్దలు కోటయ్య, నాగయ్య, అనంతరామ్, విజయరావు, బక్కన్న, రాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత , మాజీ ఎంపీపీ అశోక్,ప్రధాన కార్యదర్శి సంచుల ప్రవీణ్, జోగ్యల్ల రాజు, మహిళలు, మేధావులు, కళాశాల విద్యార్థినులు,మరియు స్టడీ సర్కిల్ విద్యార్థులు పాల్గొన్నారు.



**కంగ్టి నవంబర్ 26 (జనం సాక్షి )**
మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ కుమార్,విద్యార్థులు ఉపాధ్యాయులు, ఎమ్మార్వో అబ్దుల్ నజీమ్ ఖాన్, ఎంపీవో సుభాష్, స్పెషల్ ఆఫీసర్ నూతన్ కుమార్. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 26 (జనం సాక్షి):**
ప్రజాస్వామ్య దినోత్సవం ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ హాలులో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, సంబంధిత కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, సంబంధిత వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**చేర్యాల నవంబర్ 26 (జనంసాక్షి) :**
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా



మంగళవారం స్థానిక శ్రీ గాయత్రి పాఠశాల ప్రిన్సిపల్ ఎండి అక్బర్ అలీ ఆధ్వర్యంలో అంబేద్కర్ గొప్పతనం గురించి మాట్లాడుతూ.. ఈ దేశంలో పాలన అనేది కులం వల్లనో మతం వలన భారతదేశ ప్రజలు నమ్మే వారి వారి భగవద్గీత ,ఖురాన్ ,బైబిల్ పేరు మీదనో జరగదు అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం జరుగుతుందని చెప్పారు. ప్రజలందరూ స్వేచ్ఛగా వారి హక్కులను పొందే విధంగా అభిప్రాయాలను తెలియజేసే విధంగా రాజ్యాంగం రాయబడినదని తెలియజేశారు.



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
రాజ్యాంగం అంటే రాత ప్రతి కాదని అది ప్రజల జీవన విధానం అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా బిజెపి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిద్ది వెంకట్ రాములు, కృష్ణ, పట్టణ నాయకులు అపిరెడ్డిపల్లి రాము, హన్మంతురావు, సత్యనారాయణ, కిరణ్, ప్రకాష్, మండల నాయకుడు వై.నారాయణరెడ్డి పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు కల్పించిందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ అన్నారు. మంగళవారం నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా సంవిధాన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న జాతీయ రాజ్యాంగ దినోత్సవం జరుపు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ హౌజి, సుదర్శన్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా జాజాపూర్ ఉన్నత పాఠశాలలో నా పవిత్ర భారత రాజ్యాంగానికి నేను కట్టుబడి ఉంటాను అంటూ సిద్ధం చేసిన ప్రత్యేక ప్రదర్శన వద్ద ఫోటో ఫాయింట్ ఏర్పాటు చేశారు. ఈ ఫోటో పాయింట్ వద్ద విద్యార్థులు ఫోటో దిగడానికి ఎంతో ఆసక్తికరచారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యులను, రాజ్యాంగ సభలో మహిళా నాయకులను ఒక్కొక్కరిని పరిచయం చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విజయ, మధు, భాను ప్రకాష్, మంగళ, శ్రీదేవి, శిరీష, శశికళ, ప్రతాప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



**చారకొండ , నవంబర్ 26(జనంసాక్షి)**
ధర్మ సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల కమిటీ ఉపాధ్యక్షులు మల్లేష్ మహారాజ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర 75వ భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎస్ సెంట్రల్ కమిటీ మెంబర్ రాధాకృలష్ణ మహారాజ్, మండల నాయకులు మాడ్గుల మహేష్, మల్లేష్, ఉదయ్, మల్లికార్జున్, శంకర్, అంజి, సంతోష్, శివ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



**కల్వకుర్తి రూరల్ నవంబర్ 26 (జనంసాక్షి):**
భారత రాజ్యాంగంలో న్యాయ వ్యవస్థ ఎంతో కీలకమైందని కల్వకుర్తి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి పేర్కొన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా మంగళవారం కేంద్ర ప్రభుత్వ మై భారత్ యువజన క్రీడ సర్వీసుల శాఖ సహకారంతో స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని ప్రతి భారత పౌరుడు రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్, కళాశాల ప్రిన్సిపల్ రాంరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు సదానందంగౌడు, రమాకాంత్, మహబూబ్అలీ, లక్ష్మికాంత్, భీమేష్, రాజేష్, శ్రీనివాస్,లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రు నాయక్, జిల్లా అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు



**నర్వ (జనం సాక్షి):**
నర్వ మండల పరిధిలో పెద్ద కడుమూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు సోషల్ టీచర్ రాములు, రాజ్యాంగంపై వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలో మహేశ్వరి 9.వ తరగతి మొదటి బహుమతి, గోవింద్ రెండవ బహుమతి, ఉపన్యాసం మొదటి బహుమతి శిరీష పదవ తరగతి గెలుచుకున్నారు. బహుమతులను జిహెచ్ఎం భాగ్యలక్ష్మి అందచేశారు.




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు 'లా డే' సందర్భంగా మంగళవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహబూబ్ నగర్ లో న్యాయ దినోత్సవాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పాపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భారత రాజ్యాంగంలోని విలువలను, హక్కులను గౌరవించాలని, మంచి ప్రవర్తనతో అందరితో స్వేచ్ఛ పూరింతంగా మెలగాలని, ప్రస్తుతం రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్ల నుండి బయటపడాలంటే ప్రజలలో చైతన్యం రావాలని, సర్వోన్నతమైనా రాజ్యాంగ విలువలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.కళ్యాణ్ చక్రవర్తి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి వి.శారదా దేవి, మూడవ అదనపు జిల్లా జడ్జి ఆర్. శ్రీదేవి, ప్రిన్సిపాల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి మమత, మూడవ అదనపు జూనియార్ సివిల్ జడ్జి నిహారిక జుట్టూర్, నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి భావన, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ ప్లీడర్, శ్రీనివాసులు గౌడ్ తదితర న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## నీళ్ల చారు నాణ్యతలేని బోజనం

### ముస్త్యాల మోడల్ స్కూల్‌లో అధ్వాన పరిస్థితి

**చేర్యాల నవంబర్ 26 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం విద్యను ప్రోత్సహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పదేపదే చెప్తుంటే



అందుకు ముస్త్యాల మోడల్ స్కూల్ పరిస్థితి విరుద్ధంగా తయారైంది. విద్యార్థులకు ప్రతిరోజు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాణ్యమైన వంటకాలు, కూరగాయల భోజనాలు పెట్టకుండా నీళ్ల చారు, కారం నీళ్ల వంటకాలు పెట్టడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలను సందర్శించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు.